# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|
| 1. | **రసికరాజ తగువారము కామా?** | వసుంధర | రు. 72-00 | రు. 60-00 |
| 2. | **నేనూ-చీకటి** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | రు. 40-00 | రు. 30-00 |
| 3. | **కాశీభట్ల వేణుగోపాల్ కథలు** | కాశీభట్ల వేణుగోపాల్ | రు. 50-00 | రు. 40-00 |
| 4. | **కథామహల్ - 2001** | 20 మంది రచయితలు | రు. 80-00 | రు. 70-00 |
| 5. | **బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు** | కవన శర్మ | రు. 75-00 | రు. 60-00 |
| 6. | **కథామహల్ - 2002** | 38 మంది రచయితలు | రు. 116-00 | రు. 95-00 |
| 7. | **'రచన' కార్టూన్లు** | 79 మంది కార్టూనిస్టులు | రు. 40-00 | రు. 30-00 |
| 8. | **దిగంతం** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | రు. 40-00 | రు. 30-00 |
| 9. | **మంచుపూవు** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | రు. 40-00 | రు. 30-00 |
| 10. | **చిరునవ్వు వెల ఎంత?** *(హాస్య కథలు)* | వసుంధర | రు. 150-00 | రు. 130-00 |
| 11. | **హంసగీతం** *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | రు. 100-00 | రు. 80-00 |
| 12. | **ఈతరం స్త్రీ** *(నవల)* | అర్నాద్ | రు. 80-00 | రు. 70-00 |
| 13. | **కథావాహిని - 2003** | 32 మంది రచయితలు | రు. 100-00 | రు. 80-00 |
| 14. | **తపన** *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | రు. 60-00 | రు. 50-00 |
| 15. | **శ్రీరాముని దయచేతను..** *(నవల)* | వసుంధర | రు. 100-00 | రు. 80-00 |
| 16. | **కథావాహిని - 2004** | 34 మంది రచయితలు | రు. 100-00 | రు. 80-00 |
| 17. | **పసిడి మనసులు** | జి. జానకీశాస్త్రి | రు. 50-00 | రు. 40-00 |
| 18. | **కథావాహిని - 2005** | 30 మంది రచయితలు | రు. 100-00 | రు. 80-00 |
| 19. | **'రచన' అనువాద కథలు** | 30 మంది రచయితలు | రు. 150-00 | రు. 130-00 |
| 20. | **'రచన' అనువాద నవలలు** | ముగ్గురు రచయితలు | రు. 150-00 | రు. 130-00 |
| 21. | **సాలెగూడు** www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | రు. 50-00 | రు. 40-00 |
| 22. | **కథావాహిని - 2006** | 27 మంది రచయితలు | రు. 100-00 | రు. 80-00 |
| 23. | **కథాప్రహేళిక కథలు** | వివిన మూర్తి | రు. 100-00 | రు. 80-00 |
| 24. | **ఔనా...!** *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | రు. 80-00 | రు. 70-00 |
| 25. | **చంద్ర కార్టూన్లు** | చంద్ర | రు. 120-00 | రు. 100-00 |
| 26. | **విలువల వెల ఎంత?** | ఎలక్ట్రాన్ | రు. 150-00 | రు. 130-00 |
| 27. | **ఐసిసియు** *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | రు. 100-00 | రు. 80-00 |
| 28. | **వీరవిక్రమార్కుము (అను) బొమ్మలు చెప్పిన కథలు** | పాలెపు బుచ్చిరాజు | రు. 80-00 | రు.70-00 |
| 29. | **తెలుగు నాటక సాహిత్యం-హాస్యరస పోషణ** | ఎన్. తారక రామారావు | రు. 150-00 | రు. 130-00 |
| 30. | **కథావాహిని - 2007** | 26 మంది రచయితలు | రు. 130-00 | రు. 110-00 |
| 31. | **కథావాహిని - 2008** | 24 మంది రచయితలు | రు. 130-00 | రు. 110-00 |
| 32. | **అందేవ్ కథలు** | అందే గోపాలకృష్ణమూర్తి | రు. 150-00 | రు. 130-00 |
| 33. | **కథావాహిని - 2009** | 36 మంది రచయితలు | రు. 150-00 | రు. 130-00 |
| 34. | **మా కుటుంబం** *(హాస్యరచనా తోరణం)* | కవనశర్మ | రు. 150-00 | రు. 130-00 |
| 35. | **కోతి రాతలు** *(ఇకిలింపుల హాస్య కదంబం)* | కవనశర్మ | రు. 50-00 | రు. 40-00 |
| 36. | **కథావాహిని - 2010** | 28 మంది రచయితలు | రు. 150-00 | రు. 130-00 |
| 37. | **అగ్నిమాల** *(పిల్లల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | రు. 60-00 | రు. 50-00 |
| 38. | **మృత్యులోయ** *(పిల్లల రంగుల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | రు. 150-00 | రు. 130-00 |
| 39. | **మనిషి మరక** | అక్కినపల్లి సుబ్బారావు కథలు | రు. 80-00 | రు. 70-00 |
| 41. | **ది ఎపిడమిక్ - హెచ్‌వైడి వైరస్** *(నవల)* | డా. చిత్తర్వు మధు | రు. 120-00 | రు. 100-00 |
| 40. | **కథావాహిని - 2011** | 21 మంది రచయితలు | రు. 120-00 | రు. 100-00 |
| 41. | **తెలుగు కవుల అపరాధాలు** | ఇంద్రగంటి శ్రీకాంతశర్మ | రు. 80-00 | రు. 70-00 |
| 42. | **ఒకే ఒక్క మిథునం** *(10 కాపీలు)* | శ్రీరమణ | రు. 400-00 | రు. 300-00 |
| 43. | **కపాల దుర్గం** *(పిల్లల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | రు. 150-00 | రు. 130-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. TALPA SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/మల్టిసిటీ చెక్/ డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిష్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. **V.P.P. పద్ధతి లేదు.**
DD to be drawn in favour of 'VAHINI BOOK TRUST' payable at 'HYDERABAD'.

సంపుటి : 12
సంచిక : 3
జూన్ : 2012

# రచన
ఇంటింటిపత్రిక

235

పేజీలు : 100
వెల : ₹ 25/-

ముఖచిత్రం : అజరామర చిత్రకారుడు దామెర్ల రామారావు చిత్రాలు :: డాన్సర్ : క్వీన్స్ హాయ్‌పేట్ (1925) : సిద్ధార్థ రాగోదయం (1922)



చిరునామా : 1-9-286/2/P ; "యడ్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర); హైదరాబాద్ - 500 044
ఫోన్ : (ఆ) : 040 - 2707 1500 :: (ఇ) : 040 - 2707 7599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com ; www.rachana.net*



**సంపాదకీయం.....** 5

ప్రత్యేకరచన : దామెర్ల రామారావు ఆర్ట్ గ్యాలరీ - మేడేపల్లి శేషు 5


## కథలు


అమ్మ మనసు
- కోనే నాగ వెంకట ఆంజనేయులు 24
విలువలకో బహుమతి - శారద 24
రావయ్యా...చందమామయ్యా!
- బి.వి.స్వరూప్ సిన్హా 29
ఆసరా - జయంతి వెంకటరమణ 34
అజగరమ్ - కొంపెల్ల లక్ష్మీ సమీరజ 39
ఏకైక అస్త్రం - కాశీభట్ల శశికాంత్ 58
కథాపీఠం కథ : మరి వీళ్లో
- పాలపర్తి జ్యోతిష్మతి 77
సన్నద్ధం - సీతాసత్య 81
జీవన్మృతుడు - ఆనందరావ్ పట్నాయక్ 84
సిటుక్కు సిటుక్కు వాన చుక్క
- శ్రీనివాస్ ప్రభల 89


## సీరియల్ రచనలు


శతృదేవోభవ
- వసుంధర 11
రామకాండం
- కవన శర్మ 62
ఆకాశవాణిలో నా అనుభవాలు
- డి. వెంకట్రామయ్య 92
అమెరి'కాకమ్మ'కబుర్లు
- వంగూరి చిట్టెన్ రాజు 95


## శీర్షికలు


అమృతవర్షిణి
- డా॥ కె.వి.రమణ 7
పజిలింగ్ పజిల్-235
నిర్వహణ : సుధామ 8
సాహితీ వైద్యం - వసుంధర 45


## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

**వచ్చే సంచికలో .....**

**ప్రత్యేకరచన :: సుప్రసిద్ధ నైరూప్య చిత్రకారుడు పద్మశ్రీ యస్.వి. రామారావు**


The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika.
All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

సలహాదార్లు

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా





మార్కెటింగ్
పచిపాల మార్కెటింగ్
3-6-136/6, స్ట్రీట్ నెం. 17
హిమయత్‌నగర్, హైదరాబాద్-29
ఫోన్ : 040 - 40077558
మొబైల్ : 9848630702

*సంపాదకుడు*
**వై.వి.యన్.ఆర్.యన్.తల్పశాయి**
*అసోసియేట్ ఎడిటర్*
'హంసలేఖ'


***The Only Magazine Administered by Writers***

గత నెలలో విడుదలయిన ఒక కథాసంకలనం ముందు మాటలో కొన్ని విశేషణాలు కథాభిమానులందరూ తెలుసుకోవాల్సిన అవసరముంది. లేకపోతే అందులోని అభిప్రాయాలే ముందు ముందు నిజాలని భ్రమపడే అవకాశముందనుకుంటున్నాము. ఇదీ ఆ ముందుమాటలోని ముఖ్య భాగం :

2000 సంవత్సరం తర్వాత... తెలుగుసాహిత్యరంగంలో చోటుచేసుకున్న పరిణామాలలో భాగంగా పాఠకుడి నాడిని పట్టుకొని ..మళ్ళీ వాళ్ళచేత పుస్తకం పట్టే ప్రయత్నం చేయాలనే లక్ష్యంవైపు మళ్ళించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ఒక ఆలోచన చేస్తున్న దశలో... దాదాపు తెలుగు సాహిత్యరంగంలో మొన్నటివరకు పుంఖాను పుంఖాలుగా అనేక సాహిత్య సంస్థలు, పత్రికలు కేవలం 'కవితల' పోటీలను మాత్రమే నిర్వహిస్తూ కవితా ప్రక్రియను మాత్రమే ప్రోత్సాహ దిశలో నడిపిస్తున్న సందర్భాన్ని గ్రహించి.. 'సోమేపల్లి సాహితీ కుటుంబం' అందుకు భిన్నంగా పాఠకుల నాడికి దగ్గరగా తీసుకుపోయి ... వాళ్ళలో మానసిక పరివర్తన తీసుకువచ్చేలా అతి తేలిగ్గా చదివించే సాధనం కోసం ఆలోచన సాగించే క్రమంలో... ఈ 'చిన్న కథలకు పురస్కారం' అనేది ఉద్భవించింది. పెద్ద పెద్ద కథలు చదివే తీరిక, సమయం లేని ఈ కాలంలో అతి తక్కువ నిడివిలో... క్లుప్తంగా, సూటిగా పాఠకుల మెదళ్ళలో మంచి ఆలోచనలు రేకెత్తించే దిశను కలిగించేందుకు ఈ 'చిన్న కథ' అనేది శక్తివంతమైన సాధనమని మా నమ్మకం. ఆ నమ్మకం వమ్ము కాకుండా మేం గత నాలుగేళ్ళుగా నిర్వహిస్తున్న 'చిన్న కథల పోటీలకు' రచయితల నుంచే కాకుండి, పాఠకుల నుండి విశేష ఆదరణ లభించడమే ఈ 'సోమేపల్లి పురస్కారాల కథలు' మీ ముందుకు తీసుకురావడానికి కారణమైనది. అదేంటో గాని.. కాకతాళీయమో... మరేదో కారణమో గానీ... అప్పటి వరకు పత్రికలు, సాహిత్య సంస్థలు కేవలం కవితా ప్రక్రియలోనే పుంఖాను పుంఖాలుగా పోటీలు నిర్వహిస్తు వస్తున్న సందర్భంలో .. మేం 'కథల పోటీలు' ప్రతి ఏడాది సక్రమంగా నిర్వహిస్తున్న పరిణామ క్రమంలో వస్తున్న ఆదరణలో .... ఇప్పుడు ప్రతి చిన్న పత్రిక నుంచీ పెద్ద పత్రిక వరకు.. చిన్న సంస్థ నుంచీ పెద్ద సాహిత్య సంస్థ వరకు ఎక్కువ సంఖ్యలో కథల పోటీలు నిర్వహించి, అటు రచయితలను, ఇటు పాఠకులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయనడం అసత్యం కాదు. కాలంలో వచ్చిన ఈ మార్పు తెలుగు సాహిత్య రంగానికి, కథా ప్రక్రియకు ఎంతో శుభ పరిణామమని భావిస్తూ, భవిష్యత్తులో 'సోమేపల్లి సాహితీ కుటుంబం' చంద్రునికో నూలు పోగులా తనవంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తుందని సవినయంగా మనవి చేస్తూ...

ఈ సందర్భంగా గుర్తొస్తున్న కొన్ని సంగతులు నెమరువేసుకోవాల్సిన అగత్యం ఏర్పడింది.

అలనాడెప్పుడో ఆంధ్ర విశ్వవిద్యాలయం నిర్వహించిన పోటీలో విశ్వనాథ సత్యనారాయణగారి 'వేయిపడగలు', అడవి బాపిరాజుగారి 'నారాయణరావు' నవలలు వేయిన్నూటపదహారు రూపాయల బహుమతిని సమానంగా పంచుకున్నాయి. బహుశః అదే మొదటి రచనల పోటీయేమో!

ఆ తర్వాతి కాలంలో 'ఆంధ్రపత్రిక', 'ఆంధ్రప్రభ' వార పత్రికలూ, 'యువ', 'జ్యోతి' మాస పత్రికలూ నవలల, కథల పోటీలు ప్రతి సంవత్సరమూ ఉగాది, దీపావళి సందర్భంగా నిర్వహించేవి. ఆ పోటీల ఫలితాల కోసం రచయితలతో పాటుగా పాఠకులూ ఎంతో ఆతృతతో ఎదురు చూసేవారు. ఆ పోటీలలో బహుమతులు అందుకోవడం రచయితలు ఎంతో గొప్పగా భావించేవారు. అప్పట్లో కథల బహుమతి మొత్తాలు వందల్లో ఉండేవి. నవలలకు ఐదు వేల దాకా ఉండేవి బహుమతులు.

కాలక్రమంలో వచ్చిన వార మాస పత్రికలు ఆ ఒరవడిని కొనసాగించేయి. పత్రికలే కాకుండా తానా, ఆటా వంటి సంస్థలు తరచూ ఇలాంటి పోటీలు నిర్వహించడమే కాకుండా బహుమతులను పదుల వేలల్లోకీ, లక్షల్లోకీ తీసుకు వెళ్లేయి. ఆ వేలంవెర్రి అధునిక కథా నవలా సాహిత్యాలకు ఎంత మేలు/కీడు చేశాయి అన్నది వేరే విషయం!

కవితా ప్రక్రియలో పోటీలు ప్రారంభమై గట్టిగా రెండు దశాబ్దాలు దాటలేదు. కాబట్టి ఆ పోటీలు కథా నవలా ప్రక్రియల పోటీలకు స్ఫూర్తి అన్నది సత్య దూరం!

కథా నవలా ప్రక్రియల పోటీలు ఆరేడు దశాబ్దాల క్రితమే ప్రారంభమై ఇటీవలి పత్రికలకూ, సంస్థలకూ స్ఫూర్తిగా నిలుస్తూ దిశా నిర్దేశం చేస్తున్నాయి!

**235**

ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

## పజిలింగ్ పజిల్ - 233

**విజేతలు :: ఎరబాటి రామ్‌కిషన్‌రావు (హన్మకొండ) ; పి.ఎమ్.రామలింగం (గిరింపేట)**

**విజేతలు కాని విజేతలు**

కుప్పా సీతారామశాస్త్రి (చెన్నయ్) : నేమాని సోమశేఖర శర్మ (రాజమండ్రి) : కవిరాయని శ్రీనిధి (నవీ ముంబయ్) : టి.యస్.కళాధర్ (గుంతకల్లు) : చాట్ల విశ్వప్రసాద్ ( కామారెడ్డి) : కె.ఎన్.స్వామి (భువనేశ్వర్) : వై. ఉషాకిరణ్ (కాకినాడ) : పి.వి.రామారావు (ఖమ్మం) : నారాయణ చైతన్య (ఉచ్చిలి) : జి. ముత్తుమారన్ ; మాడుగుల సత్యకృష్ణ శ్రీనివాస్ (విజయవాడ) : కోనే నాగ వెంకట ఆంజనేయులు ; తా.జ.రావు : బుద్ధవరపు జానకీదేవి ; ఆదుర్తి విజయామూర్తి ; కె.రమణమ్మ (విశాఖపట్నం) : మోచర్ల బాపిరాజు ; కాపూరి మాలతి ; ఎస్. జామకి సుబ్రహ్మణ్యం ; వేదుల పార్వతి ; రావులపల్లి కేశవరావు ; పి. దేవసేనమ్మ (హైదరాబాదు) : కోట లలిత (సికింద్రాబాదు) : శ్రీధరాల పైడిశెట్టి (అనకాపల్లి).

**అందరికీ రచనాభినందనలు!**

*చాలా ఏళ్ల తర్వాత ఈసారి తొమ్మిది వందలమందికి పైగా పజిల్ పూరించి పంపడం విశేషం! అందుకు కారణం ఈసారి ఎక్కువగా వారాల పేర్లుండడం కావచ్చునుకుంటున్నాం! చాలా ఎక్కువమంది తప్పుగా పూరించింది 1 అడ్డం (సాయిబాబు, సాయిబాబా వేర్వేరుగదా). అలాగే 35 అడ్డం పూరించడంలోనూ చాలమంది పొరబడ్డారు.*

– సంపాదకుడు


**చందాదారులు కండి!**

**కొంత సొమ్ము ఆదా చెయ్యండి!**

**స్వదేశీ చందా వివరాలు :**

12 సంచికలకు :: ₹ 270 మాత్రమే!
(₹ 30 ఆదా!)

24 సంచికలకు :: ₹ 510 మాత్రమే!
(₹ 90 ఆదా!)

36 సంచికలకు :: ₹ 765 మాత్రమే!
(₹ 135 ఆదా!)

48 సంచికలకు :: ₹ 1020 మాత్రమే!
(₹ 180 ఆదా!)

60 సంచికలకు :: ₹ 1275 మాత్రమే!
(₹ 225 ఆదా!)

100 సంచికలకు :: ₹ 2100 మాత్రమే!
(₹ 400 ఆదా!)

జీవిత చందా : ₹ 6000 మాత్రమే!

**విదేశీ చందా వివరాలు :**

**సర్‌ఫేస్ మెయిల్ ద్వారా**

12 సంచికలకు - US $ 66 (US $ 18 ఆదా!)

60 సంచికలకు - US $ 330 (US $ 90 ఆదా!)

జీవిత చందా - US $ 400

**ఎయిర్ మెయిల్ ద్వారా**

12 సంచికలకు - US $ 105 (US $ 18 ఆదా!)

60 సంచికలకు - US $ 368 (US $ 90 ఆదా!)

జీవిత చందా - US $ 450

గమనిక : విదేశీ చందాదారులు తమ చందాను రూపాయలలో కూడా చెల్లించవచ్చును.

**చందా కూపను**

(కొత్త / బహుమతి / పొడిగింపు చందా)

పేరు :......................................................................................

పత్రిక పంపవలసిన
పూర్తి చిరునామా : ..........................................................................

..............................................................................................

..............................................................................................

..............................................................................................

ఫోన్ నెం. : పిన్

Sub. Code No.

Amount ₹ ..................................................................

D.D/Cheque/M.O. No : ........................ Date.................

To be drawn in favour of "**M/s. RACHANA**" payable at **HYDERABAD.** For outstation cheques please add ₹ **50/-** (for amounts upto ₹ 1000/-) and ₹ **.65/-** (for amounts above ₹ 1000/-) towards Bank collection charges.

Receipt No. :

Date : Siganture

235

**1-9-286/2/P,
రాంనగర్ గుండు దగ్గర; విద్యానగర్,
హైదరాబాద్ - 500 044
ఫోన్ : 040 - 27071500**

Your e-mail ID : ..............................................................

## కౌముది-రచన కథల పోటీలో బహుమతి (₹ 1500/-) పొందిన కథ

# విజయాలకో బహుమతి

“మొగుడిగా అటుంచు, కనీసం ఒక మనిషిగా కూడా నేనంటే లెక్క లేదు నీకు” – కోపంగా అని, విసురుగా తలుపు వేసి వెళ్ళిపోయాడు శ్రీనివాస్.

మనసు గిలగిలా కొట్టుకున్నట్టు అనిపించటంతో, ఒక్క క్షణం కళ్ళు మూసుకుంది స్వాతి.

పదే పదే దెబ్బలు తింటే శరీరం మొద్దుబారిపోతుంది. మనసెందుకో మొద్దుబారలేకపోతూ ఉంది. చిన్నప్పటి సున్ని తత్వం ఇంకెప్పటికీ పోదేమో తనకి. ఈ మాటల బాణాల్నించి తప్పించుకుంటూ, అవి తగిలినప్పుడల్లా పక్షిలా గిజ గిజా కొట్టు కుంటూ, ఇక ఇంతే!

ఆ ఆలోచనతో ఎంతో నిరుత్సాహంగా అనిపించింది.

ఇంతకు ముందెప్పుడూలేని ఈ కోణం శ్రీనివాస్‌లో ఈమధ్యే చూస్తూ ఉండటంతో, దానికి ఎలా స్పందించాలో తేల్చుకో లేకుండా ఉంది. ప్రతిసారీ ఇలాగే అయోమయంగా అనిపి స్తుంది. చదివిన ఎమ్మే సైకాలజీతో అతని సమస్యని అర్థం చేసుకోగలుగుతుంది కానీ, తనని తను ఈ ఎమోషనల్ పించింగ్ నుంచి రక్షించుకోలేక పోతుంది. ఎవర్ని అడిగినా ఏం సలహా ఇస్తారు? తను ఒకసారి అడగబోతే, “నీకు మేం చెప్పేంతటి వాళ్ళమా?” అంది కన్నతల్లే!

అదేమిటో చిన్నప్పుడు స్కూల్లో నేర్చుకున్న విషయాలకీ, పెద్దయ్యాక జీవితంలో జరుగుతున్న సంఘటనలకీ అసలు పొంతనే లేదు. చిన్నప్పుడంతా కష్టపడి పనిచేస్తే, మంచి విలు వలూ, సత్ప్రవర్తనా ఉంటే క్లాసులో ఫస్ట్ రావొచ్చనీ, ప్రైజులు కొట్టెయ్యొచ్చనీ, అందరూ చాలా మెచ్చుకుంటారనీ నేర్చుకుంది. వాటిని ఆచరించి, అవన్నీ గెలుచుకుంది కూడా. కానీ, జీవి తంలో మాత్రం తన వ్యక్తిత్వానికీ, నమ్మకాలకీ, పరిపక్వతకీ బహుమతులూ, అభినందనలు లేకపోగా నిరసనలూ, వెక్కిరిం తలూ, వెటకారాలూ మాత్రమే దక్కాయి. తన ప్రవర్తనా, మాట లతో కొన్నిసార్లు కొంతమంది మనుషుల మనసుల్లో ఇన్సెక్యూ రిటీలాటి భావన కలుగుతుందని అర్థం చేసుకుంది. ఆ అభద్రతా భావంలోంచే ఆ వెటకారపు మాటలూ, ‘ఆవిడదంతా ఒక ఫోజూ’ అనే కామెంట్లూ వస్తాయని తెలుసుకుంది.

కానీ శ్రీనివాస్ తన భర్త. అందరికంటే తనని దగ్గర్నించి చూసి, ఎంతో ఇష్టపడి పెళ్ళిచేసుకున్నాడు. తన మాటలకర్థమే మిటో, తన ఆలోచనలెటువంటివో, అందరికంటే బాగా తెలిసిన స్నేహితుడు. అటువంటి శ్రీనివాస్ కూడా ఈమధ్య అసహనంగా మాట్లాడుతున్నాడు.

ఎమ్మేలో యూనివర్సిటీ ఫస్టొచ్చిందని తెలిసినప్పుడు, అప్పటి దాకా పెళ్ళి ప్రస్తావన చేసిన శరత్, ఉన్నట్టుండి మాట్లాడటం మానేసాడు. నిలదీసి అడిగితే, “నువ్వేమో ఎమ్మేలో యూనివర్సిటీ ఫస్టు, నేనేమో ఎమ్మెస్సీలో సెకండ్ క్లాసు! ఎందుకో మనకి పొసుగుతుందని నాకనిపించటం లేదు” అన్నాడు.

తను కాసేపు ఆలోచించి, “అంటే నేను ఫెయిల్ అయితే సంతోషపడేవాడివి కానీ యూనివర్సిటీ ఫస్ట్ రావటంతో బాధ పడుతున్నావా?” అని అడిగింది.

నిజాయితీ కలవాడు కావటంతో ఒప్పుకున్నాడు అది నిజమే నని.

నిరాశతో కళ్ళల్లో నీళ్ళు తిరిగాయామెకి. దాదాపు మూడేళ్ళ స్నేహం మరి!

మళ్ళీ అడిగింది – “అంటే నా తెలివితేటలకీ కష్టపడి ఫస్టొచ్చి నందుకిది నాకు శిక్షన్నమాట. ఐ యాం బీయింగ్ పనిష్డ్ ఫర్ మై సక్సెస్” అని.

తనూ కాసేపు ఆలోచించి, “నాలాంటి ఫెయిల్యూర్‌ని కట్టు కోకపోవటం శిక్ష ఎలా అవుతుంది?” అని వెళ్ళిపోయాడు.

చాలా రోజుల తర్వాత గానీ ఆమెకి తనన్న మాటల్లో తప్పే మిటో అర్థం కాలేదు. అప్పటికే శరత్ యూనివర్సిటీ వదిలి వెళ్ళిపోయాడు. తనూ మనసు సరిపెట్టుకుని, తన కిష్టమైన టీచర్స్ ట్రైనింగ్ పాసై మూడేళ్ళ తరువాత శ్రీనివాస్‌ని పెళ్ళిచేసు కుంది. ఢిల్లీలో కాపురం, బ్యాంకు ఉద్యోగి అయిన శ్రీనివాస్‌తో జీవితం ప్రశాంతంగానే గడిచిపోతుంది. స్వతహాగా శ్రీనివాస్ చాలా తెలివైనవాడే అయినా, మామూలు మనిషి. ఎక్కువ ఆలోచ నలు పెట్టుకోకుండా తన పని తాను చూసుకుంటూ వెళ్ళే మనస్తత్వం. పక్క మనిషిని పట్టించుకోని అతని ఆత్మపరాయణ త్వం కొన్నిసార్లు చికాకనిపించినా, మొత్తంమీద మంచివాడే.

అతనితో సర్దుకుపోవటానికి పెద్ద కష్టపడక్కర్లేదు. భార్య ప్రవృత్తి అందుకు సరిగ్గా భిన్నమైనదైనా దాన్ని అర్థం చేసుకున్నాడే తప్ప ఆమెని ఎన్నడూ విమర్శించటమో, వెక్కిరించటమో చేయలేదు. నలుగుర్లో ఆమె తెలివితేటల వల్ల ఆమె కొచ్చిన గుర్తింపు చూసి కొంచెం గర్వపడతాడు కూడా.

కానీ ఆర్నెల్ల కింద....

భారత అణుశక్తి విభాగం చైర్మెన్ డాక్టర్ నటేసన్, తన ఇద్దరు సెక్రెటరీలతో సహా తీవ్రవాదుల ముఠాతో కిడ్నాప్ చేయబడ్డారు. ఉదయం పది గంటలకి ఆయన ఆఫీసులో జొరబడి తీవ్రవాదులు ఆయననీ, ముందు గదిలో పనిచేసుకుంటున్న సెక్రెటరీలనీ ఎత్తుకెళ్ళిపోయారు. ఆ రోజు శనివారం కావటంతో మిగతా స్టాఫంతా లేక ఆఫీసంతా ఖాళీగా ఉంది. యాదృచ్ఛికంగా అదే సమయానికి శ్రీనివాస్ తన స్నేహితుడు అరుణ్ కుమార్‌ని కలవటానికి అదే ఆఫీసు కెళ్ళాడు. అరుణ్ కుమార్ చైర్మెన్ ఇద్దరు సెక్రెటరీల్లో ఒకరు. తీవ్రవాదులు చైర్మెన్, ఆయన సెక్రెటరీలతో పాటు శ్రీనివాస్‌ని కూడా పట్టుకుపోయారు.

మధ్యాహ్నానికల్లా తిరిగొస్తానన్న భర్త రాత్రంతా రాకపోవటంతో భయపడింది స్వాతి. రెండు రోజులైన తరువాత కానీ తెలియలేదామెకి తన భర్త కిడ్నాప్ అయిన సంగతి. ఏం చేయాలో తోచలేదు. ఆందోళన, భయం అన్నీ కలిపి ఆమెని ఉక్కిరి బిక్కిరి చేసాయి. మెల్లిగా సంబాళించుకుని ఎప్పట్లాగే స్కూలు కెళ్ళింది.

తీవ్రవాదుల డిమాండ్లు అనుకున్నట్టుగానే ఉన్నాయి. భారత సైన్యం చేతికి చిక్కి ఖైదు చేయబడ్డ తీవ్రవాదులందరినీ విడిచిపెట్టేయాలని వాళ్ళు అడగటం ఎవరికీ ఆశ్చర్యం కలిగించలేదు.

ఆరోజు, ఏదో టీవీ ఛానెల్ కిడ్నాప్ అయిన వారి కుటుంబ సభ్యులని ఇంటర్వ్యూ చేసి ప్రసారం చేసింది. చెదిరిన జుట్టూ, నలిగిన బట్టలతో, వెక్కుతూ బేలగా ఏడుస్తున్న ఆడవాళ్ళ మధ్య ఎప్పట్లాగే కాటన్ చీరలో, శుభ్రంగా దువ్వుకున్న జుట్టుతో, దిగులుగా ఉన్నా పొడిగా ఉన్న కళ్ళతో మౌనంగా కూర్చున్న స్వాతి మీద చాలాసార్లు కెమెరా ఫోకస్ చేసాడు కెమెరామాన్.

"మీ భర్త విడుదల కోసం తీవ్రవాదులందరినీ వదిలేయాలని భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారా?" అన్న ప్రశ్నకి ఆమె కొంచెం సందేహంగా జవాబిచ్చింది.

"ఐ యాం నాట్ వెరీ ష్యూర్. తీవ్రవాదుల్ని పట్టుకోవటం కోసం భారత సైనికులు ప్రాణాలని లెక్కచేయకుండా ఎంతో ధైర్యసాహసాలతో ముందుకెళతారు. చాలాసార్లు వాటిల్లో ప్రాణం పోగొట్టుకోవచ్చు కూడా. ఇప్పుడు అరెస్టయిన మహమ్మద్ రెండేళ్ళ కింద రైళ్ళలో బాంబులు పెట్టి వేలాదిమందిని పొట్టన పెట్టుకున్నాడు. మరిప్పుడు అతన్ని వదిలేస్తే వాళ్ళందరి ప్రాణాలకీ విలువ లేనట్టేనా? నా భర్త ప్రాణం నాకెంత ముఖ్యమో, వాళ్ళ ప్రాణాలు వాళ్ళ కుటుంబ సభ్యులకీ అంతే కదా! మరి వాళ్ళందరికీ ఏ మాత్రం విలువలేనట్టు పట్టుకున్న తీవ్రవాదుల్నందరినీ వదిలేయటం నాకెందుకో మంచిపని అనిపించటంలేదు. భారత ప్రభుత్వం ఇలాటి బ్లాక్‌మెయిల్ పద్ధతులకి లొంగటం ప్రజాశ్రేయస్సు దృష్ట్యా క్షేమం కాదు" అంది.

గది నిండా నిశ్శబ్దం! మిగతా ఆడవాళ్ళు ఆమెని పురుగుని చూసినట్టు చూస్తున్నారు.

"ఎవరికి తెలుసు? ఇప్పుడు వాళ్ళందరిని వదిలేసి నా భర్త ప్రాణాలు రక్షించుకున్నా, రేపు అదే తీవ్రవాదులు చేయించే బాంబు దాడుల్లో మనందరం చావమన్న గ్యారంటీ ఎక్కడుంది?"

అరుణ్ కుమార్ భార్య స్పృహతప్పి పడిపోవటంతో అంతా అటు తిరిగారు. కెమెరా మళ్ళీ కాంట్రాస్టు కోసం భర్త చావు గురించి ఊహించటంతోనే స్పృహ తప్పిపడిపోయిన అరుణ్ కుమార్ భార్యపైనా, అదే విషయాన్ని గురించి తప్పొప్పుల చర్చ చేస్తున్న స్వాతిపైనా మార్చి మార్చి ఫోకస్ చేసారు. ఆ గదిలో తనకెవ్వరి సానుభూతీ లభించదని అర్థమైందామెకి.

ఆ రాత్రంతా ఆలోచించింది. తనలో లోపం ఉందా? తనందరిలాంటి ఆడది కాదా? తనకి భర్తపైన ప్రేమా, మమకారం లేవా? లేకపోవటమేమిటి? తనకసలు తిండీ నిద్రా లేక ఎన్ని రోజులైంది? అతను ఏం తింటున్నాడో, ఎలా ఉన్నాడో అన్న ఆవేదన పేగులని మెలితిప్పుతున్నట్టుగా ఉంది. ఆ బాధంతా మనసులోనే ఉంచుకుని, నిబ్బరంగా ఉన్నందుకు తననెవరూ అభినందించలేదు. పైగా విషపు చూపులు చూసారు. అది తన ప్రవృత్తి అని నమ్మనూ లేదు. తను చెదిరిన జుట్టుతో, ఎర్రబడ్డ కళ్ళతో, పెద్ద అబద్ధపు ప్రదర్శన చేసి ఉంటే నమ్మి ఉండేవారు. అంటే నిజాన్ని నమ్మరు కానీ, అబద్ధాన్ని నమ్ముతారు మనుషులు. ఎంత విచిత్రం! అబద్ధం నీడ లాటిది. దానివల్ల పెద్ద ప్రయోజనం ఉండదు కూడా! అయినా దానిని నమ్మటమే కాదు, ఇష్టపడతాం కూడా!

కానీ ఎందుకో భర్త తనని తప్పకుండా అర్థం చేసుకుంటాడనుకుంది. కాదు, కాదు, అతను అర్థం చేసుకోడేమోనన్న అనుమానమే తనకి రాలేదసలు. ఎలాగైతేనేం భారత ప్రభుత్వం తీవ్రవాదులందరినీ వదిలేయటంతో శ్రీనివాస్ క్షేమంగా బయటపడ్డాడు. ఇంటికొచ్చి భార్య టీవీ వాఖ్యల గురించి చదివినప్పటి నుంచీ

(మిగతా భాగం పత్రికలో చదవండి)

శారద

# రామ కొండం

## మూడవ కాండం
## రెండు బాణాలు

భరతుడితో తన ఆశ్రమానికి వచ్చిన వసిష్ఠుడికి వాల్మీకి ఎంతో గౌరవం చేసాడు. వసిష్ఠుడు అప్పటికి పండు ముసలి. అయితే ఎంతో ఆరోగ్యంగా ఉన్నాడు. బుద్ధి తీక్షణంగా ఉంది. వయస్సువలన వచ్చే మరపు ఆయన చుట్టుపట్లకి రాలేదు. వాల్మీకి వసిష్ఠుని చెంత కూర్చుని తన సందేహం వెలిబుచ్చాడు,

"మహాత్మా! మీ పేర చెప్పబడుతున్న వేద మంత్రాలలో సముద్రం ప్రసక్తి ఉంది. అవి వ్యాసుడి విభజన ప్రకారం ఋగ్వేదానికి సంబంధించినవి. మీరు సముద్రాన్ని ఎప్పుడు ఎక్కడ చూసారు?" అంటూ.

దానికి వసిష్ఠుడు సంతోషించి, "నీకు ఇక్ష్వాకుల మూల పురుషుడైన వైవస్వత మనువు కథ చెప్తాను. శ్రద్ధగా విను" అంటూ మొదలుపెట్టాడు.

"ద్రవిడ దేశానికి రాజుగా వైవస్వతుడనే పేరుగల రాజర్షి ఉండేవాడు. అతను వివస్వతుని పుత్రుడవటంచేత అతనికి వైవస్వతమనువు అన్న పేరుంది.[1]

వైవస్వతుడికి ఇక్ష్వాకుడు, శర్యాతి అనే కొడుకులు, ఇల అనే కూతురు కలిగారు. ఇల, చంద్రుడి కొడుకైన బుధుడి భార్య. ఆమెకి సుహోత్రి, హస్తి, నహుషుడు, కుశుడు జన్మించారు. కుశుడి మనవడే విశ్వామిత్రుడు. గర్విష్టి నహుషుడు పదవీ చ్యుతుడయ్యాడు. హస్తి నిర్మించిన హస్తిన, కేకయ రాజ్యానికి వెళ్ళే దారిలో ఉంది. శర్యాతి సుకన్యను పెళ్ళాడి సువర్ణని కన్నాడు. ఆమె సుహోత్రి భార్య అయి యయాతిని కన్నది. ఆ యయాతికి దేవయాని ద్వారా యదు, శర్మిష్ఠ ద్వారా పురు, కురులు జన్మించారు. పురు మనవడు భరతుడు. నీ శిష్యుడైన భరద్వాజుడిని పెంచుకొన్నవాడు. భరద్వాజుడి రాజ్యత్యాగంతో, కురు రాజై కురు రాజ్యాన్ని విస్తరించాడు. అతని కొడుకు శంతనుడు మనవడు భీష్ముడు.

ఇక్ష్వాకుడి కొడుకులు కకుత్స్థుడు, దండకుడు. కకుత్స్థుడి కొడుకు రఘు. అతని మనవడు దశరథుడు.

నేను చెప్పబోతున్న కథ రఘు బాలుడుగా ఉన్నప్పటిది. అప్పటికే దక్షిణ దేశం వేడెక్కి అడవులు దట్టంగా పెరుగుతున్నాయి. ఇక్ష్వాకుడికి రాజ్యస్థాపన కోర్కె బలంగా ఉంది. దానికి అనువైన ప్రాంతం గంగా యమునల మధ్య ప్రాంతం. అందుకని ఉత్తర దేశానికి ప్రయాణమయ్యాడు. వైవస్వతుడు సరే అన్నాడు.

ఇప్పుడు అక్కడ జనాల సందడి ఎక్కువై నీలాంటి వారు దక్షిణాపథంలో ఆశ్రమాలు ఏర్పరచుకోవాలనుకొంటున్నారు" అంటూ వసిష్ఠుడు ప్రారంభించాడు కథ చెప్పటం.

"యుగం అంటే ఎంతకాలం అన్న ప్రశ్నకి సమాధానం చెప్తాను ముందు. అది నువ్వు అడగకపోయినా. పైతామహ జోతిశ్శాస్త్రంలో 5 సౌర సంవత్సరాలు లేక 62 చంద్రమాసాలు ఒక యుగంగా తీసుకొన్నాడు బ్రహ్మ. ఆ తరువాత మిగిలిన గ్రహాలను లెక్కలోకి తీసుకొని యుగం అంటే 60 సంవత్సరాలుగా నిర్ణయించుకొన్నాం. కాని, ఇప్పుడు మార్కండేయుడు అంత చిన్న యుగం భూమి చరిత్ర వ్రాయటానికి సరిపోదని నాలుగు పాదాలున్న మహా యుగాన్ని వాడమంటున్నాడు. అందులో మొదటి పాదం 4800 సంవత్సరాలు, తరవాతి పాదం 3600 సంవత్సరాలు, మూడో పాదం 2400 సంవత్సరాలు, నాలుగవది 1200 సంవత్సరాలు పొడుగుతో ఉంటాయి. కాని అది మనుష్యుల చరిత్ర వ్రాయటానికి చాలా పెద్దదైపోతుంది.

సూర్యుడు, చంద్రుడు, గురుడు పుష్య నక్షత్రంలో ఉన్నప్పుడు కృతయుగం మొదలయిందని అంటారు. మార్కండేయుడు చెప్పిన యుగాలు రాముడి కథకి నప్పాలంటే వైవస్వతుడికి – రాముడికి మధ్య కనీసం 3600 సంవత్సరాల తేడా ఉండాలి. నేను ఇద్దరి కాలంలోను జీవించే ఉన్నాను. కనక ఈనాడు మనం యుగం అనుకొంటున్నది రెండు అరవైలు (120) సంవత్సరాలు మాత్రమే. ఇంక కథ విను."

❖ ❖ ❖

ఇక్ష్వాక మహారాజు నౌకానిర్మాణం ఎంతవరకు వచ్చిందో చూడటానికి గోదావరిలో ప్రయాణించి సముద్రతీరం చేరటానికి ముహూర్తం పెట్టుకొన్నాడు. యువరాజు కకుత్స్థుడిని కూడా రమ్మన్నాడు. మనవడు రఘు 'నేను వస్తా'నంటూ హఠం చేసాడు. కకుత్స్థుడు వసిష్ఠుడిని బయల్దేదీశాడు. వసిష్ఠుడు ఆ సమయంలో కొన్ని మండలాలు (వేద భాగాలు) రచిస్తున్నాడు. అవి గుర్తుపెట్టుకోవడానికి ధారణగల శిష్య సమూహాన్ని పోగేసుకొని

1. వ్యాస భాగవతం, నవమ స్కందం, ప్రథమాధ్యాయం.

గోదావరీ తీరాన వారిచేత వల్లెవేయిస్తున్నాడు. తనింతవరకు సముద్రం చూడలేదు. ఒకసారి చూసివస్తే బావుంటుంది. చూడటం తన రచన కుపయోగపడవచ్చు. వసిష్ఠుడు కూడా బయల్దేరాడు. వసిష్ఠుడిని ఎప్పుడూ ఒక్క క్షణం కూడా విడిచి ఉండని అరుంధతి వండిపెడ్తానని బయల్దేరింది. కొడుకు శక్తిని వదిలిపెట్టడానికి లేదయ్యే! శక్తి వెళ్తున్నట్టు తెలుసుకున్న బాల రఘుని ఆపడం ఇంక ఎవరి తరం కాలేదు.

సూర్యుడికి అర్ఘ్యాలు విడుస్తూ, త్రిసంధ్యలు వారుస్తూ అంతర్వేది చేరటానికి మూడు దినాలు, రెండు రాత్రిళ్ళు పట్టాయి. ఆ రాత్రి సంగమం వద్ద, నీరు ఆక్రమించని స్థలంలో విశ్రమించారు. ఆ సముద్రంలోంచి పున్నమి చంద్రుడు ఉదయించటం, మర్నాటి ఉషస్సులో సూర్యుడు ఉదయించటం చూసి, అరుంధతి "సూర్యచంద్రులు సముద్రగర్భం నుంచి ఎవరో చిలికితే పైకి తేలిన వెన్నముద్దల్లా వచ్చారు కదా!" అంది వసిష్ఠుడితో ఎంతో పారవశ్యాన్ని అనుభవిస్తూ.

ఇక్ష్వాకుడు నౌకానిర్మాణం జరుగుతున్న చోటికి యువ రాజుతో, వసిష్ఠుడితో వెళ్ళి వాస్తు శిల్పులని త్వరగా పని పూర్తి చేయమని హెచ్చరించాడు. ఆ నౌకని చూసి వసిష్ఠుడు ఆశ్చర్య పోయాడు. అదెల్లా ఉండాలో వైవస్వతుడు ఇక్ష్వాకుడికి అన్ని వివరాలు ఇచ్చాడట. అవి ఇక్ష్వాకుడు వాస్తు శిల్పులకిచ్చాడు. ఒక పాతిక మంది మనుష్యులు సుఖంగా ప్రయాణం చేయ గలరు. నూరు భాండాలు, నూరు పేఠికలు అమర్చటానికి అనువుగా ఉంది. ఇంకో మాసంలో పని పూర్తవుతుంది. దారి చూపటానికి దారి తెలిసిన మార్కండేయుడు వస్తానని కబురు పెట్టాడు.

రఘు, శక్తి సముద్రం చూసి ఎంతో సంబరపడ్డారు. ఇసకలో పరుగెత్తారు. కెరటాలు విరిగిపడ్తుంటే శక్తి ఆ నురగలో కలిసిన నీళ్ళను చూసి,

"అమ్మా! సముద్రం తెల్లగా పాలలా ఉంది కదూ!" అన్నాడు.

"అవును శక్తీ! పాల సముద్రం ఆకాశం నుంచి దిగినట్టుంది" అంది అరుంధతి. వసిష్ఠుడికి మరికొన్ని ఋక్కులు స్ఫురించాయి. దగ్గర విద్యార్థులు లేరు. తనే వల్లెవేసుకొన్నాడు.

ప్రయాణం అయ్యేరోజు వచ్చింది. భృగువంశ దీపకుడు మార్కండేయుడు వచ్చాడు. గౌతమిని కనుగొన్న గౌతముడు భార్యతో సహా వచ్చాడు. మరో నలుగురు ఋషులు భార్యలతో సహా వచ్చారు.

ఇక్ష్వాకుడి సంతానం కొందరు దిగబడిపోయారు. అరుంధతి చుట్టాలూ రామన్నారు. ఇక్కడే ఎక్కడో తలదాచుకొని వరదలు తీశాక మళ్ళీ స్వస్థానాలు చేరుకొంటామన్నారు. ఐతే వైవస్వత మనువుతో వెళ్ళేవారి సౌకర్యార్థం రకరకాల ధాన్యాలు కుండల్లో నింపారు. చేరవలసిన చోటు చేరాక అక్కడ జల్లి పండించుకో


***Writer's Contact***

**Prof. K V N SARMA**
**53, 6th Main ; 5th Cross**
**Tata Nagar ; Kodigehalli**
**BENGALURU - 560 092**
*(Karnataka)*
**Phone : 080 - 23518461**
**Mobile : 09448113195**
**e mail : kavana_sarma@yahoo.com**
**sarma.kandula@gmail.com**


వచ్చునన్నారు. దార్లోకి బాగా పాలిచ్చే ఆవులు, నందినిని, మరి కొన్నింటిని, వాటి దూడల్ని నౌకలో ఎక్కించారు. వాటికి గ్రాసం పడవలో వేసారు. ఆ ప్రయాణం ఊరు విడచి వెళ్తున్నవారి ప్రయాణంలా లేదు. దండయాత్రకి వెళ్తున్న ప్రయాణంలా, పెళ్ళికి తరలివెళ్తున్నవారి ప్రయాణంలా ఉంది.

పడవ బయల్దేర్తుంటే మాత్రం జనం కళ్ళనీళ్ళు పెట్టుకొన్నారు. వైవస్వతుడు, తన వంశీకులతో "మీరు ఇక్కడ దిగబడిపోతున్నారు. మన రాజ్యం అంతా క్రమేపీ అడవైపోతుంది. మీకు నేనూ, ఇక్ష్వాకూ ఏమి ఇవ్వగలం? ఆశీర్వచనాలు తప్పించి! ఎప్పటికైనా మీరు ఇక్కడ రాజ్యాలేలాలని నా దీవెనలు" అన్నాడు.

బ్రాహ్మణులతో "వసిష్ఠుడు వెళ్ళిపోతున్నాడని చింతించవద్దు. ఆయన పేరుమీద ఒక పాయని, గౌతముడి పేరుమీద ఒక పాయని పిలుచుకోండి. గోదావరి ఉన్నంత కాలం వారిద్దరు మీతోనే ఉంటారు. వేదాలు వల్లించటంలో మీ అంత ఘనాపాటీ లుండబోరు. ఇది మీ భవిష్యత్తు గురించి నా ఊహ" అన్నాడు.

అరుంధతి చుట్టాలతో "మీ ఆడపడుచుని మా వసిష్ఠుడికి దానం చేశారు. ఇక్కడనుంచి మీరంతా అరుంధతీయులుగా జనంచేత వ్యవహరింపబడుదురుగాక" అన్నాడు.

వైవస్వతుడు తన జనంతో చిన్న పడవలో ప్రయాణించి సముద్రం చేరి అక్కడ పెద్ద నౌకలోకి మారి ఉత్తర దిశగా ప్రయాణించాడు.

ఆ సముద్రంలో కొమ్ములలాంటివి కల చేపలున్నాయి. అవి చాలా స్నేహశీలమైనవి. అవి వాటిలో అవి "కిచ కిచ" నవ్వు లాంటి శబ్దాలతో సంభాషించుకొంటూ వారు ఎక్కడికి వెళ్ళాలో తెలిసినట్టు ఉత్తరదిశగా నౌకకి ముందు భాగంలో ప్రయాణించాయి.

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*



# ప్రత్యేక రచన



మొదటి ఉత్తరంతోపాటు పన్లోపనిగా మరో ఉత్తరం కూడా మీకు రాయాలన్పించింది. జస్ట్ కొన్ని నా మనోభావాలు, ఆవేదన మీతో పంచుకోవటానికే – తెలుగుతనాన్ని నిలబెట్టడానికి తాపత్రయపడే వ్యక్తిగా, పత్రికా సంపాదకుడిగా.

గత నెల 4, 5, 6 తేదీల్లో (సెలవుల్లో వచ్చినప్పుడు) బంధువుల ఇంట్లో ఒక కార్యక్రమం ఉండి రాజమండ్రి వెళ్ళటం జరిగింది. రాజమండ్రి అనగానే తెలుగు సాహిత్యం పుట్టిన స్థలం అని నాకు గొప్ప గౌరవం (కొన్నేళ్ళ క్రితం తెలుగు విశ్వవిద్యాలయం వారు ప్రచురించిన 'రాజమండ్రి చరిత్ర' అన్న పుస్తకం చదివినప్పట్నుంచీ ఆ నగరం చూడాలని నాకెంతో కోరిక. అక్కడ మా దగ్గరి బంధువులెవరూ పెద్దగా లేకపోవటంతో వెళ్ళటం ఎప్పుడూ తటస్థించలేదు).

ఫిబ్రవరి 5న కొంచెం వ్యవధి దొరికితే నేను మరొక దూరపు బంధువుతో కలిసి ముఖ్యంగా మూడు ప్రదేశాలు చూడాలని వెళ్ళాం – 1 కందుకూరి వీరేశలింగం పంతులుగారి గృహం. 2. రాళ్ళబండి సుబ్బారావు ప్రభుత్వ పురావస్తు ప్రదర్శనశాల. 3. దామెర్ల రామారావు మెమోరియల్ గవర్నమెంట్ ఆర్ట్‌గ్యాలరీ. ధవళేశ్వరం బ్యారేజీ, సర్ ఆర్థర్ కాటన్ మ్యూజియం కూడా చూడాలని ఎంతో ఉన్నా సమయం సరిపోక వెళ్ళలేక పోయాం. ఇవన్నీ రాజమండ్రి చరిత్రతోనే కాకుండా తెలుగువాళ్ళ చరిత్రతో కూడా ముడిపడి ఉన్న ప్రదేశాలు.

దామెర్ల రామారావు ఆర్ట్ గ్యాలరీ గురించి ముందు రాస్తాను. అక్కడి పెయింటింగ్స్ ఒక్కొక్కటీ ఒక్కో కళాఖండం. ఒక్కో కావ్యంలా అన్పించింది. అంతకుముందు ఆ గొప్ప చిత్రకారుడి గురించి, కేవలం పత్రికలు, పుస్తకాల ద్వారా మాత్రమే తెలుసుకున్న నాకు ఆ రోజు ఆయన చిత్రాలు నేరుగా చూసి, జన్మధన్యమైనట్టన్పించింది. ప్రాణం ఉట్టిపడే ఆ చిత్రాలు మనతో నేరుగా మాట్లాడుతున్నట్టే ఉంది. కాని ఆ పెయింటింగ్సన్నీ ఒకే గదిలో కుప్పపోసినట్టు ఇరికించి పెట్టారు. ఇంకా చెప్పాలంటే జస్ట్ గోడలకు మేకులు కొట్టి తగిలించారంతే! మన ఇండ్లలోనైతే ఇంకొంచెం నీట్‌గా పెట్టుకుంటామన్పించింది. అవి చూడటానికి లైటింగ్ ఏర్పాటు కూడా సరిగ్గా లేనట్టన్పించింది. (మేం వెళ్ళినప్పుడు కరెంట్ కూడా పోయిందనుకోండి).

నేను గత ఇరవై ఏళ్ళ పైగా ఢిల్లీలో ఉంటున్నాను. ఇక్కడ ఎన్నో ఆర్ట్ ఎగ్జిబిషన్స్, ఆర్ట్ గ్యాలరీలు చూశాను. కనీసం వాటికి కాస్త దగ్గరగా ఉంటుందని ఊహించుకున్న, దేశం గర్వించదగ్గ చిత్రకారుడి చిత్రాలు ఇంత నిర్లక్ష్యపు పద్ధతిలో ఉంచటం చూసి చాలా బాధ కలిగింది. ('కృష్ణలీల' అనే పెయింటింగ్ అయితే చిరిగిపోయి కనిపించింది. మనసు చివుక్కుమన్పించింది). ఆ గ్యాలరీ నిర్వహణ ఒక పాలిటెక్నిక్ కళాశాలకు అప్పగించారని అక్కడి సిబ్బంది చెప్పారు (ఎందుకంటే ఫైన్ ఆర్ట్స్ సబ్జెక్ట్ పాలిటెక్నిక్ కిందికి వస్తుంది కాబట్టి). తెలుగువాళ్ళే కాదు, భారతదేశమే గర్వించదగిన ఒక గొప్ప చిత్రకారుడి రససృష్టికి, మన ప్రభుత్వం చూపే ఆదరణ ఇదీ.

రామారావుగారి పెయింటింగ్స్‌తో ఉన్న కార్డుల సెట్ ఒకటి అరవై రూపాయాలకు విక్రయానికుంటే, రెండు సెట్లు తీసుకున్నాను. వాటితోపాటు ఆయన లైఫ్ స్కెచ్‌ని తెలియజేసే చిన్న పాంప్లెట్ అయినా లేదు. అందుకే నేను ఒకటి తయారు చేసి వారికి కొన్ని ఫోటోకాపీలు పంపిస్తున్నాను (ఈ కవర్లో ఉంది).

ఇక కందుకూరి వీరేశలింగం పంతులుగారి గృహం. 11–12–1881న ఈ ఇంటిలోనే ఆయన ఆధ్వర్యంలో మొదటి వింతతు పునర్వివాహం జరిగింది. దాన్ని దర్శించడం నాకు కాశీ, రామేశ్వరాల సందర్శనంతో సమానమన్పించింది. ఆ ఇంట్లోకి అడుగుపెడుతూనే, చిన్నప్పుడు చదువుకున్న పంతులుగారి స్వీయచరిత్రలోని ఘట్టాలు గుర్తొచ్చి ఒళ్ళు పులకరించింది. ఈ ఇంట్లో ఉండేనా పంతులుగారు ఆ నాటి సమాజంలోని ఎన్నో దురన్యాయాల నెదిరించి, మొక్కవోని ధైర్యంతో పత్రికలు నడిపి, ఎందరో ఆడపడుచుల జీవితాల్లో వెలుగునింపింది అని మనసు ఆనందపరవశమైంది. ఆయన వాడిన కొన్ని వస్తువులు, ప్రింటింగ్ ప్రెస్సు, చేతివ్రాత ప్రతులు, ప్రచురించిన పుస్తకాలు అబ్బురంగా చూశాము. అయితే, అక్కడా వాటిని పెట్టిన గ్లాస్ కేసుల్లో లైటింగ్ అదీ లేదు. కొన్ని రాతప్రతులు చదవటానికి అవకాశమే లేదు.

అక్కడి సిబ్బంది చెప్పిన ఒక విషయం ఆశ్చర్యమనిపించింది. పంతులుగారి గృహం రాష్ట్ర పురావస్తుశాఖ పర్యవేక్షణలో ఉందనీ, కేంద్ర పురావస్తు శాఖకు ఉన్నట్టు, రాష్ట్ర పురావస్తు శాఖకు నిధులు ఉండవనీ చెప్తూ బహుశా రాజమండ్రి పురవీధుల్లో ఎక్కడో ప్రతిష్ఠించాల్సిన దామెర్ల రామారావుగారి నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని, ఆ ఆర్ట్ గ్యాలరీలోనే ఒక మూలకు పెట్టారు. ఇక్కడ తమకు ఇల్లు శుభ్రం చేయటానికి (పంతులుగారి గృహం) చీపుర్లు కొనటానికి కూడా డబ్బులుండవని, తమ స్వంత ఖర్చుతోనే కొంటామని చెప్పారు. అది ఎంతవరకూ నిజమో మరి! చరిత్రతో ముడిపడి ఉన్న ఈ మహనీయుల చివరి జ్ఞాపకాలుగా మిగిలి ఉన్న ఈ స్థలాల కనీస నిర్వహణకు కూడా నిధులు

# దామెర్ల రామారావు - ఒక పరిచయం!

శతాబ్దాల తరబడి కళారంగ చారిత్రక పరంపరలో రాజమండ్రి కీర్తిచంద్రికలని ప్రపంచవ్యాప్తంగా ప్రసరింపజేసి, ఆంధ్రుల చిత్రలేఖనం సాటిలేనిదని చాటి, మూడు పదుల సంవత్సరాలు నిండకుండానే కీర్తిశేషుడైన కళాతపస్వి దామెర్ల రామారావు. ఆయన రాజమండ్రివాడు కావటం ఈ పట్టణ చరిత్రకే గర్వకారణం.

అతి బాల్యంలోనే మనోధర్మాన్ని చిత్రకళకి అంకితం చేసుకుని, కళాతపస్విగా, ఒక మహర్షిగా రూపొంది, తన మధుర భావనలకి, సజీవ రూపకల్పనలు చేసి, ప్రశంసా పరంపరలనందుకుని, తాను నమ్మిన కళావ్యాప్తికి కళా ఆశ్రమాన్ని స్థాపించి, గురుపీఠాన్నలంకరించి, తన శిష్యులను ఉన్నత కళాకారులుగా రూపుదిద్ది, తనదన్న ఒక విశిష్ట విధానాన్ని రూపొందించి, అమరుడైనవాడు రామారావు. ఆ పరంపరను సజీవంగా కాపాడిన మరో ఉన్నత కళాకారుడు వరదా వెంకటరత్నం.

దామెర్ల రామారావు 1897 మార్చి 8వ తేదీన రాజమండ్రిలో కులీనులైన దామెర్లవారి కుటుంబంలో జన్మించారు. అతి చిన్నతనం నుండి రామారావు చదువుకన్నా, చిత్రలేఖనం పట్ల ఎక్కువ ఆసక్తి చూపేవారు. తన పదవ ఏట ఆయన మేనమామ రామారావుకి చిత్రలేఖనంపట్ల గల ఆసక్తిని చూచి వాటర్ కలర్స్ కొని ఇచ్చారు.

రామారావుకి పూర్వం రాజమండ్రిలో ఎవరైనా చిత్ర కళాకారులు ఉండేవారా అన్నదానికి సమాధానం దొరకలేదు. రామారావు ఏ గురువు వద్దా చిత్రలేఖనాన్ని నేర్చుకోలేదు. రాజమండ్రి నాటక రంగానికి, నాటక కళకీ, నటులకీ చిరకాలంగా ప్రసిద్ధి చెందింది. దాదాపు శతాబ్దంనాడు, సత్యవోలు గున్నేశ్వరరావు, కృత్తివెంటి నాగేశ్వరరావుగార్లు నాటక సమాజాలను నడిపేవారు. ఆ సమాజాలకు తెరలను ఎం.ఎస్.రాం అనే చిత్రకారుడు చిత్రించేవారు. ఆయన తెరల మీద బొమ్మలను చిత్రిస్తూంటే, రామారావు తన చిరుతప్రాయంలో అక్కడ కూర్చుని తదేక ధ్యానంతో చూస్తుండేవాడట. ఒకసారి అక్కడ రంగుల్ని పొరపాటున రామారావు తన్నివేయగా, రాం కోప్పడి అవమానపరచకుండా రానిచ్చారట. రాం ఆనాడు భవిష్యత్తులో ప్రపంచ ప్రఖ్యాత చిత్రకారుడు కాబోతున్న కళాతపస్వి తన సమక్షంలో ఉన్నాడని ఊహించి ఉండడు.

రామారావు మేనమామ గాడిచర్ల సత్యనారాయణ మునిసిపల్

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

---

లేనంత దీనావస్థలో ప్రభుత్వం ఉందా అన్పించింది.

మన జాతి భాష, సంస్కృతి, చరిత్రల పట్ల మన ప్రభుత్వానికే ఇంత చిన్నచూపుంటే, ఇక మామూలు జనం ఏమాత్రం పట్టించుకుంటారు?

మేం చూసిన ఈ మూడు ప్రదేశాలు కూడా గోదావరి గట్టునే ఉన్నాయి (ఆ ప్రాంతాన్ని అక్కడ గోదావరి గట్టు అనే వ్యవహరిస్తారు).

రాళ్ళబండి సుబ్బారావు మ్యూజియం చూసిన తర్వాత, అక్కడికి దగ్గర్లోనే పంతులుగారి గృహం ఉందని, నడిచి వెళ్ళొచ్చుని చెప్పారు. వీరేశలింగంగారి ఇల్లెక్కడ అని ఎవర్ని అడిగినా సరిగా చెప్పలేకపోయారు. చివరికి ఒక చోట ఎ.పి. టూరిజం ఆఫీసు కన్పించింది. వాళ్ళనడిగితే తెలుస్తుంది కదా అని అడిగితే, వాళ్ళకూ తెలియదట. ఇంతకీ పంతులుగారి గృహం ఆ ఆఫీసుని ఆనుకుని ఉన్న సందులోనే ఉంది. ఆ సందు ఎదురుగానే – అంటే టూరిజం ఆఫీసు ఎదురుగానే – మెయిన్‌రోడ్డు మీద వీరేశలింగంగారి కాస్య విగ్రహం ఉంది. అదే బండగుర్తు. కాక పోతే కొత్తవాళ్ళకి తెలియటానికి మెయిన్‌రోడ్డు మీద బాణం గుర్తుతో ఒక చిన్న బోర్డు అయినా లేదు. అయ్యా, ఇదీ మనం మన మహనీయులకిచ్చే గౌరవం!

ఈ విషయాలన్నీ నాకెందుకు రాస్తున్నాడీయన? నేనేం చెయ్యగలను ఈ విషయంలో అని ఆలోచిస్తున్నారేమో!

నిజానికి, మీకూ, ఈ విషయానికీ ఏ సంబంధమూ లేదు. కాని, నాకు అఖండ ప్రజ్ఞావంతుడు దామెర్ల రామారావుగారి కోట్ల రూపాయలు విలువజేసే కళాఖండాలు అన్నీ ఒక స్టోర్ రూంలో పడేసి పెట్టినట్టు పెట్టి, దానికి 'గ్యాలరీ' అని పేరు పెట్టి చేతులు దులిపేసుకోవటం, మహామహుడు కందుకూరి వీరేశలింగం పంతులుగారి పవిత్ర గృహాన్ని శుభ్రపరచటానికి కనీసం చీపుర్లు కూడా సమకూర్చలేని మన ప్రభుత్వాల, పెద్దమనుషుల చేతగానితనానికి, అలక్ష్యతకు, నిర్లక్ష్యానికి 'ఛీ' అనిపించి, ఎవరితోనైనా నా ఆవేదన పంచుకుంటే, కొంత హృదయభారం తగ్గుతుందని మీకు రాశాను. అంతే – అంతకంటే ఏం లేదు.

మీ అమూల్యమైన సమయంలో నేనిలా కొంత మింగేస్తే క్షంతవ్యుణ్ణి.

ఉంటాను.

మేడేపల్లి శేషు (న్యూ ఢిల్లీ)




# మరివీళ్ళో

'నేడు - ప్రజాస్వామ్యంలో దోపిడి చేస్తున్న సేవకులు నేతలు. గృహస్వామ్యంలో దోపిడి చేస్తున్న పెద్దలు మాతాపితలు'
– వసుంధర

అమ్మా, నాన్నా టీవీలో వార్తలు చూస్తున్నారు.

ఏడేళ్ళ చింటూకి విసుగ్గా ఉంది. కానీ వార్తల తరువాత వచ్చే వాణిజ్య ప్రకటనల కోసం అట్లాగే కూర్చున్నాడు.

వార్తలు చదివే అమ్మాయి ఏదో చెప్పగానే తెరమీది దృశ్యం మారింది. నలుగురు వ్యక్తులు ఒక ఇంటి దగ్గరికి వచ్చి తలుపు తట్టారు. తలుపు తియ్యగానే గబగబా లోపలికి వెళ్ళి ఇల్లంతా వెతికారు. ఒక గదిలో పదేళ్ళ అమ్మాయి కసువూడుస్తూ కనిపించింది. వాళ్ళు ఆ అమ్మాయిని ఫోటోలు తీశారు. ఏవేవో ప్రశ్నలు అడిగారు. తరువాత ఇంటి యజమానితో ఏదో మాట్లాడారు. ఏవో కాయితాలు తీసి రాసుకున్నారు. ఇంటి యజమాని వాళ్ళ వెనకే వెళుతూ ఏదో చెపుతున్నా వినిపించుకోకుండా గబగబా వెళ్ళిపోయారు. పనిపిల్ల బిక్క మొహంతో చూస్తుంటే కసిరి పంపించేశారు ఇంటివాళ్ళు.

"తిక్క కుదిరింది" – కసిగా అంది అమ్మ.

"ఏంటమ్మా? ఏమైంది?" – అడిగాడు చింటూ.

"చిన్నపిల్లలు డబ్బు సంపాదించడానికి పనిచేస్తుంటే వాళ్ళని 'చైల్డ్ లేబర్' – అంటే 'బాల కార్మికులు' అంటారు. పధ్నాలుగేళ్ళ కంటే తక్కువ వయసున్న పిల్లల చేత పనిచేయించకూడదు. అది నేరం. వాళ్ళింట్లో చిన్నపిల్ల పనిచేస్తోంది కదా? అందుకే ఆయన మీద కేసు రాసుకున్నారు" – చెప్పింది అమ్మ.

"పిల్లలు అసలు ఏ పనీ చెయ్యకూడదా?"

"ఏ పనీ చెయ్యకూడదనేం లేదు.... లేబర్ యాక్ట్ ప్రకారం పిల్లలచేత ఏ ఏ పనులు చేయించకూడదో ఒక లిస్టు ఉంటుంది. ఆ లిస్టులో ఉన్న పనులు పిల్లల చేత చేయించకూడదు" – వివరించాడు నాన్న.

"అదేంటి? కొన్ని పనులు చేయించకూడదు, కొన్ని పనులు చేయించొచ్చు అని ఉంటుందా?"

"గవర్నమెంటు పాలసీ అది. అంతే!"

"వాళ్ళు పని చేసుకోలేక పనిమనిషి కావాలని పెట్టుకున్నారేమో?"

"పనిమనిషి కావాలంటే పెద్దవాళ్ళను పెట్టుకోవాలి. చిన్న పిల్లల్ని పెట్టుకోకూడదు. ఆ అమ్మాయి వాళ్ళ అమ్మా నాన్న ఆ అమ్మాయిని పనికి పంపించినా వీళ్ళు పెట్టుకోకూడదు. 'మాకు చిన్నపిల్ల వద్దు' అని చెప్పి పంపించెయ్యాలి"

"ఆ అమ్మాయి వాళ్ళింట్లో అన్నం లేదేమో! అందుకే పని చేస్తోందేమో?"

"అన్నం లేకపోతే వాళ్ళ అమ్మా, నాన్నా పనిచేసి సంపాదించి పెట్టాలి. అంతే కానీ పిల్లల చేత పనిచేయించకూడదు. పిల్లలని బడికి పంపించి చదివించాలి"

"పొద్దునే వచ్చి పనిచేసేసి తరువాత బడికి వెళుతుందేమో?"

"అయినా సరే. చిన్నపిల్లలచేత పని చేయించుకోవడం నేరం"

"మరి వాళ్ళ అమ్మా నాన్నా సంపాదించేది సరిపోకపోతే ఏం చేస్తారు?"

చింటూ ప్రశ్నకి ఏం సమాధానం చెప్పాలో నాన్నకి తోచలేదు.

"ఆ లిస్టులో లేని పనులు ఏవో చేసుకుంటారు. అయినా ప్రతి విషయం గురించి నీకింత ఆరా ఎందుకు?" – విసుక్కుంది అమ్మ.

అమ్మా, నాన్నలు చెప్పిన విషయాలు అర్థం అయినట్టూ, కానట్టూ ఉండి గందరగోళంగా అనిపించింది చింటూకి.

ఇంతలో టీవీలో ప్రకటనలు మొదలయ్యాయి.

ముగ్గురూ ఉత్కంఠతో చూస్తున్నారు.

వాళ్ళు ఎదురు చూస్తున్న ప్రకటన రానే వచ్చింది.

సంవత్సరం వయసున్న పాపకు ఒకతను ఏదేదో చెపుతున్నాడు. ఆ పసిపిల్ల ఒకసారి బిక్కమొహం పెట్టింది.

ఒకసారి కిలకిలా నవ్వింది – ఒకసారి చప్పట్లు కొట్టింది – ఒకసారి ఆశ్చర్యపోయింది. చేతులు తిప్పుతూ రకరకాల హావభావాలతో అతను చెపుతున్నదంతా అర్థమైనట్టుగా నటించింది.

ప్రకటన అయిపోయింది.

పాలపర్తి జ్యోతిష్మతి

అమ్మా నాన్నల మొహాల్లో అనిర్వచనీయమైన ఆనందం.

చింటూకి మాత్రం దుఃఖం పొంగుకొస్తోంది. పెదాలు బిగించుకుని ఆపుకుంటున్నాడు.

'ఆ ప్రకటన మొదటిసారి టీవీలో వచ్చినప్పుడు వీధివీధంతా తమ ఇంటికి వచ్చేసింది. 'ఎంత బాగా నటించిందో క్యూట్ గాళ్!' అంటూ చెల్లాయిని ఎత్తుకుని, ముద్దులు పెట్టి నలిపేశారు. చెల్లాయి ఒకటే ఏడుపు. అందరూ వెళ్ళిపోయాక 'దిష్టితగిలింది' అంటూ అమ్మ ఎంత హడావుడీ చేసింది!'

"తను కావాలనుకున్న ఫీలింగ్స్ దీని మొహంలో రాబట్టటానికి ఆ డైరెక్టర్ ఎంత తిప్పలు పడ్డాడో! ముప్పతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్ళు తాగించింది" – ఆనందంగా నవ్వుతూ కూతుర్ని ముద్దాడుతోంది అమ్మ.

చింటూకి చెల్లాయిని అమ్మ చేతుల్లోంచి లాక్కుని గుండెలకి హత్తుకోవాలనిపించింది.

ప్రకటన షూటింగ్ కోసం బొంబాయి వెళ్ళడం గుర్తొచ్చింది.

✪ ✪ ✪

మూడు నెలల క్రితం ఒకరోజు పేపరు చదువుతూ నాన్న అమ్మని పిలిచి ఏదో చూపించాడు.

వెంటనే ఒక ఫోటోగ్రాఫర్‌ని పిలిచి రకరకాల ఫోజుల్లో చెల్లాయికి ఫోటోలు తీయించి ఎక్కడికో పోస్టులో పంపించారు.

పదిహేను రోజుల తరువాత చెప్పాపెట్టకుండా తన చేత స్కూలుకి సెలవు పెట్టించి బొంబాయికి బయలుదేరారు అమ్మా నాన్నా.

'ఎందు'కని అడిగితే 'చెల్లాయిని ఒక వ్యాపార ప్రకటనలో నటించడానికి తీసుకుంటున్నారు' అని చెప్పారు.

అప్పుడు తన కెంత నవ్వొచ్చిందో! – ఇంత చిన్నపిల్ల నటించడమేమిటని.

బొంబాయి వెళ్ళేటప్పటికి పొద్దున్నయింది. హోటల్లో రూము తీసుకుని, గబగబా తయారయి స్టూడియోకెళ్ళి కూర్చున్నాము.

అక్కడ నాన్న ఎవరెవరితోటో ఇంగ్లీషులో, హిందీలో ఏదేదో మాట్లాడుతూనే ఉన్నాడు. తనకసలేమీ అర్థం కాలేదు.

కాసేపటికి ఒకాయన వచ్చాడు. ఆయన చెల్లాయికి నాన్నగా నటిస్తాడట. నల్లగా, పొడుగ్గా, భయమేసేటట్లున్నాడు.

ఆయన ఎత్తుకోగానే చెల్లాయి పెద్ద ఏడుపు.

దాని ఏడుపును పట్టించుకోకుండా ఆయన దాన్ని ఒళ్ళో కూర్చోపెట్టుకుని నాన్నతో చాలాసేపు మాట్లాడాడు.

అమ్మా నాన్న కూడా చెల్లాయి ఏడుపును పట్టించుకోలేదు.

'చెల్లాయి ఏడుస్తుంటే అట్లా వదిలేశావేంటమ్మా?' అని అడిగితే, 'అందరి దగ్గరికీ వెళ్ళడం దానికి అలవాటు కావాలి' అంది అమ్మ.

'అలవాటు కాకపోతే ఏమౌతుంది? అంత ఏడిపించడం ఎందుకు?' అనిపించింది తనకు.

ఆయన లోపలికెళ్ళి కాసేపటికి గుర్తుపట్టలేనట్టుగా తయారై వచ్చాడు – నల్లటి మొహానికి తెల్లరంగు వేసుకుని.

వెంటనే చెల్లాయి మొహానికి కూడా ఆ తెల్లరంగు వెయ్యడం మొదలు పెట్టారు.

అది తనకస్సలు నచ్చలేదు.

తను అమ్మనడిగాడు – 'అమ్మా! చెల్లాయి తెల్లగా, అందంగా, ముద్దుగా ఉంటుంది కదా?..... ఇంకా ఆ రంగు వెయ్యడం ఎందుకు?' అని.

'అందంగా, ముద్దుగా ఉంటుంది కాబట్టే అదృష్టం మనల్ని వెతుక్కుంటూ వచ్చిందిరా. ఇంకో రెండు మూడు అవకాశాలు వచ్చాయంటే దాని కెరీర్ సెటిలయిపోయినట్టే. దాని గురించి మనకింకేం దిగులుండదు' అంది అమ్మ.

కెరీర్ సెటిలయిపోవడమేమిటో తన కర్థంకాలేదుగానీ మళ్ళీ మళ్ళీ ఇట్లా షూటింగులకి ఇక్కడికి రావలసి ఉంటుందని అర్థమైంది.

ఇప్పటికే చెల్లాయి ఇంతలా ఏడుస్తుంటే మళ్ళీ మళ్ళీ రావడమేమిటి, అర్థం లేకుండా? అనిపించింది తనకి.

షూటింగు మొదలయ్యాక దాని ఏడుపు మరీ ఎక్కువయ్యింది. ఆ లైట్లూ అవి చూసి భయపడిపోయిందో, ఏమో!

'అమ్మా! చెల్లాయిని అంతలా ఏడ్పించి ఈ షూటింగు




***కథాపీఠం పురస్కారం పరిశీలనకై కథలకు ఆహ్వానం!***

*ప్రతీనెలా ఒక కథకు 'కథాపీఠం' పురస్కారం (రు. 1,116/-) అందజేస్తున్నాము. పాత, కొత్త రచయితలన్న తేడా లేకుండా నిర్దేశించుకున్న కొన్ని ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న కథలను ఎంపిక చేస్తూ వస్తున్నాము. కొంతకాలంగా 'ఈ శీర్షికకు ప్రత్యేకంగా కథలు పంపవచ్చా?' అని కొందరు రచయితలు అడుగుతూ వస్తున్నారు. తప్పకుండా! 'కథాపీఠం' పురస్కారానికి తగినవనుకున్న కథలను రచయితలు ప్రత్యేకంగా పంపవచ్చు. పురస్కారానికి సరిపోవనుకున్న కథలను సాధారణంగా ప్రచురించ డానికి ఇష్టపడేవారు మాత్రమే ఈ శీర్షికకు కథలు పంపాలి. హామీ పత్రం, స్టాంపులంటించి స్వంత చిరునామా గల కవరు జతచేయ డం వంటి నిబంధనలు మామూలే!*

*మంచి కథలకు పురస్కారం ఇవ్వాలనే మా అభిలాషకు రచయితల సహకారం లభిస్తుందనే మా నమ్మకం!*

*– సంపాదకుడు*



చెయ్యకపోతే ఏం? మనం వెళ్ళిపోదాం' అంటూ తనూ ఏడ్చాడు.

అమ్మకి ఎంత కోపం వచ్చిందో!

'ఎప్పుడూ ఏవో ప్రశ్నలతో విసిగిస్తూ ఉంటావు. కాసేపు మాట్లాడకుండా ఉండు' అని కసురుకుంది.

చెల్లాయి ఏడుస్తోందని తను ఆదుర్దా పడుతుంటే 'ఇట్లా ఏడిస్తే మీ అమ్మాయి పనికిరాదు' అని షూటింగు ఆపేస్తారేమోనని అమ్మా నాన్నా కంగారు పడుతున్నారు.

'ఏడ్చీ ఏడ్చీ ఎన్ని బట్టలు తడిపేసిందో పాపం. ఆ ఏడుపుకి మేకప్పంతా కరిగిపోవడం, మళ్ళీ దాని మొహానికి రంగు పుయ్యడం. మధ్యాహ్నం దాకా సరిపోయింది.

పాలు పట్టీ, నీళ్ళు పట్టీ, పెదాలకి తేనె పూసీ, రకరకాల బొమ్మలిచ్చీ ఎన్ని తిప్పలుపడ్డారో చెల్లాయిని నవ్వించడానికి. ఊహూం! ఏడుపు మానితేనా?

'ఫోటోలు తీయించినప్పుడు ఎంత చక్కగా నవ్వుతూ ఫోజులిచ్చింది! ఇవాళేంటి ఇట్లా పెంకితనం చేస్తోంది?' అంటూ అమ్మ చెల్లాయి మీద చిరాకు పడుతోంది.

నాన్నేమో 'షూటింగు రేపటికి వాయిదా వేశారంటే ఇంకో రోజు ఇక్కడే ఉండిపోవలసి వస్తుంది. హోటలు బిల్లు బోలెడు అయిపోతుంది. తిరుగు ప్రయాణానికి చేసుకున్న రిజర్వేషన్లు వేస్టయిపోతాయి. మళ్ళీ రిజర్వేషను దొరక్కపోతే ప్రయాణం చాలా కష్టమవుతుంది' అని టెన్షన్ పడ్డాడు.

ఇదంతా ఇట్లా ఉంటే ఆ పొడుగాటాయన 'ఇంత ఆలస్యం అయితే చాలా కష్టం. నేనెళ్ళిపోతాను' అన్నాట్ట.

'చిన్నపిల్ల కదా? ప్రయాణం బడలిక వల్ల తిక్కగా ఉంది. కాసేపు నిద్రపోయి లేస్తే సర్దుకుంటుంది. కాస్త ఓపిక పట్టండి' అంటూ నాన్న బతిమాలితే, ఎట్లాగైనా ఆ రోజే షూటింగు పూర్తి చేస్తామని డైరెక్టరు మాటిస్తే అప్పుడు శాంతించాట్ట – ఇంటికొచ్చేశాక అమ్మ చెప్పింది.

చివరికి నిద్రపుచ్చితే కాసేపు పడుకుని లేచాకగానీ దానికి హుషారు రాలేదు. అప్పుడు మళ్ళీ మేకప్ వేసి షూటింగు పూర్తిచేశారు.

అప్పటికి రాత్రి ఏడయింది.

చెల్లాయి అమ్మ దగ్గరికి రాగానే ఎన్ని ముద్దులు పెట్టాడో తను. అపుడు అందరూ తన మీద జోక్స్ వేస్తూ ఎట్లా నవ్వుకున్నారో!

ఆ ప్రకటన చూసిన ప్రతిసారీ తనకి అదంతా గుర్తొచ్చి

# స్మృతి

## కిడాంబి రఘునాథ్‌గారిని గురించి నాల్గు మాటలు



ఎప్పుడూ ఏదో చేయాలనే ఉత్సాహంతో ఉరకలు వేస్తూ అందరూ తనవారే అనుకునే మనిషి రఘునాథ్.

"మనం ఏదైనా చేయాలనే పట్టుదల ఉంటే సాధించగలం" అనే ధీమా గల స్వభావం అతనిది. ఏ సమయంలో ఎవరికి, ఏ సహాయం కావాలన్నా ముందుకుటికే రఘునాథ్ 59 సంవత్సరాలకే తన భార్య, కూతురు, అల్లుడు, మనవణ్ణి తీరని వేదనకు గురిచేసి ఇహలోకాన్ని వదిలిపెట్టారు (అక్టోబర్ 25, 2003).

రఘునాథ్ జూన్ 4, 1944లో వనపర్తి అనే చిన్న గ్రామంలో కిడాంబి నరసింహాచార్లు, అంబుజమ్మ గారలకు జన్మించి, హైదరాబాద్‌లో 1964లో ఎం.ఎస్‌సి ఫిజిక్స్ చేసి, కాన్పూర్ ఐఐటిలో మెటలర్జికల్ ఇంజనీరింగ్‌లో ఎం.టెక్. పూర్తి చేశారు. అమెరికాలో పిహెచ్.డి. చేసి సోలార్ ఎనర్జీ ఫీల్డ్‌లో పనిచేసి, ఇండియాతో పాటు సుమారు నలభై దేశాలకు సోలార్ ఎనర్జీ ఎక్విప్‌మెంట్ సప్లై చేసి వ్యాపారం చేశారు.

తెలుగు భాషన్నా, సాహిత్యమన్నా విపరీతమైన మమకారం. 1984లో అమెరికాలో 'తెలుగు జ్యోతి' పత్రికకు లైఫ్‌టైమ్ ఎడిటర్‌గా నియమితులై పత్రికను సుమారుగా 20 సంవత్సరాలు ధారావాహికంగా నడిపారు. తెలుగు సంస్కృతి, సాహిత్యాభివృద్ధి కొరకు ఎంతో పాటుపడి, వివిధ రంగాలలో నిష్ణాతులైన కళాకారులని ఇండియా నుండి పిలిపించి వారి కార్యక్రమాల్ని విజయవంతంగా ఏర్పాటు చేశారు.

హైదరాబాద్‌లో వెగేశ్న పద్మావతి హేండీకేప్డ్ సంస్థ యొక్క వ్యవస్థాపనకు ఎన్నో విధాలుగా కృషి చేసి, చేయూతనిచ్చిన దాత రఘునాథ్.

ఇంకా ఎన్నో చేయాలని ప్రణాళికలు వేసుకొని దైవమొక రకంగా తలచగా వెళ్ళిపోయిన ఆయన స్మృత్యర్థం 'రచన'లో జూన్, ఆగస్టు నెలల్లో ప్రచురింపబడే కథలకు పురస్కారం అందజేయాలనే ఈ చిన్న ఆలోచనను అమలులో పెట్టారు – ఆయన భార్య ప్రభ రఘునాథ్, కూతురు ఉష కిడాంబి, అల్లుడు శ్యాం పెరంగూర్.

ఎంత ఏడుపొస్తుందో.

ఆ రోజు స్టూడియోలో చెల్లాయిలాగానే నటించడానికి వచ్చిన రకరకాల వయసులున్న నలుగురైదుగురు పిల్లల్ని చూశాడు తను.

ఇంట్లో పనిచేసే పిల్లల్ని బాలకార్మికులంటారని నాన్న చెప్పాడు. మరి వీళ్ళనేమనాలి?

చిన్నపిల్ల చేత పనిచేయించుకోడం నేరమని వాళ్ళెవరి మీదో కేసు పెట్టారు కదా! మరి తాము చేసే పనేమిటో? దానివల్ల ఎవరెవరికి ఏమి లాభమో కూడా తెలియని చిన్నపిల్లల్ని ఏడిపించి బలవంతాన యాక్ట్ చేయించొచ్చా?

ఆ ప్రకటనలో చూపించిన వస్తువు తయారుచేసే కంపెనీ వాళ్ళకు ఎంతో లాభం వస్తుంది కదా?

చెల్లాయిని తీసుకెళ్ళి యాక్ట్ చేయించినందుకు నాన్నకు కూడా డబ్బిచ్చారు కదా? ఇది నేరం కాదా? ఆ కంపెనీ వాళ్ళ మీదా, ప్రకటన షూటింగ్ చేసిన వాళ్ళ మీదా, ఆఖరికి అమ్మా నాన్నల మీద కూడా కేసు పెట్టాలి – కసిగా అనుకున్నాడు చింటూ.

న్యాయాన్యాయాల మధ్య సమన్వయం కుదుర్చుకోలేక, సమాధానం దొరకని ప్రశ్నల్ని అణిచిపెట్టుకోలేక చింటూకి ఉక్రోషం ముంచుకొచ్చింది. చేతిలోని రిమోట్‌ని బలంగా నేలకేసి కొట్టి చెల్లాయిని ఎత్తుకుని అక్కణ్ణించి వెళ్ళిపోయాడు.

✪

## కథాపీఠం

## పురస్కారం వివరాలు

ప్రత్యేక న్యాయనిర్ణేతలు ఎంపిక చేసిన కథలకు **'కథాపీఠం పురస్కారం'** (రు.1,116/-) అందజేస్తున్నాము. దీంతోపాటుగా ఒక జ్ఞాపిక కూడా కథారచయితకు పంపడం జరుగుతోంది.

ఈ శీర్షికకు పరిశీలనార్థం కథలను ప్రత్యేకించి పంపవచ్చు. మాకు ప్రచురణార్థం అందిన కథల నుంచి కూడా ఈ పురస్కారానికి కథలను ఎంపిక చేయడం జరుగుతోంది.

ఈ పురస్కారాన్ని ఎవరైనా తమ తరపునగానీ, తమ వారి తరపునగానీ అందజేయ వచ్చును. అందుకుగాను **రు.1500/-** పంపవలసి ఉంటుంది.

- సం.